క్లుప్తంగా

నేడు జాతర తైబజార్, టెంకాయల వేలం

లింగాల: మండల కేంద్రంలోని కోదండరామాలయంలో నిర్వహించే శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా టెంకాయల అమ్మకం, జాతర తైబజార్ కోసం ఈనెల 9న గురువారం వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు బళ్లారి నాగేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల సభ్యులు ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించే వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

10 నుంచి ఎల్లమ్మ, బీరప్ప పండుగలు

తెలకపల్లి: మండల కేంద్రంలో కురుమ సొంటె వంశస్తుల ఎల్లమ్మ, బీరప్ప పండుగలు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈనెల 10వ తేదిన ఉదయం 8.25కు పందిరితో పాటు గంగా స్నానాలు, ఎల్లమ్మ కంచర్లు, 11న ఎల్లమ్మ, జమదగ్ని కల్యాణోత్సవం, ఎల్లమ్మ పెద్దపటం, 12న ఎల్లమ్మ మారు పటం, బీరప్ప కంచర్లు, 13న బీరప్ప బోనాలు, బీరప్ప పెద్ద పటం, బీరప్ప మారు పటం వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

టీడీపీతోనే సంక్షేమ పథకాలు

ఉప్పునుంతల: రాబోయే ఎన్నికల్లో ప్రజలు టీడీపీని ఆదరిస్తేనే రాష్ట్రంలో పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఆ పార్టీ అచ్చంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ మోపతయ్య అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పరిపల్లిలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు రాములు ఆధ్వర్యంలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని చేపట్టారు. గతంలో టీడీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలుచేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. టీడీపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటరమణ, విష్ణు, మల్లేష్, ఎండీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పూజలు



తాడూరు: మండలంలోని ఆకునెల్లికుదురు దుందుబీ నది తీరాన వెలసిన రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో బుధవారం సుప్రభాత సేవ, గంగాసేకరణ, గణపతి గౌరీ పూజ, మండప, కలశ, ధ్వజస్తంభ పూజ వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కొత్తగా ప్రతిష్ఠ చేసేందుకు ఏర్పాటు చేసిన ధ్వజస్తంభానికి వేదమంత్రోచ్ఛరణల నడుమ పూజలు నిర్వహించారు.

తండాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు



పెద్దకొత్తపల్లి: మారేడుమాన్‌దిన్నె, చంద్రబండతండాలపై నాగర్‌కర్నూల్ ఎన్‌ఫోర్స్‌మెంట్, కొల్లాపూర్ ఎక్సైజ్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించి 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని 60 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసినట్లు కొల్లాపూర్ ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తండాలలో బెల్లం సరఫరా, సారా తయారు చేస్తే పీడీ యాక్ట్‌ను ప్రయోగిస్తామని హెచ్చరించారు.

ఆర్థికసాయం అందజేత

మన్ననూర్: స్థానిక బాలికల గురుకుల పాఠశాలలో అనుమానస్పదంగా మృతి చెందిన వంకేశ్వరానికి చెందిన 7వ తరగతి విద్యార్థిని నిఖిత కుటుంబాన్ని నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు బుధవారం మన్ననూర్ వద్ద పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో భవిష్యత్ ఉండి గురుకులం పాఠశాలలో చదువుకుంటున్న చిన్నారి అకాల మృతి బాధాకరమన్నారు. ఈ సంఘటనను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా న్యాయంగా అందాల్సిన సహాయ, సహకారాలను అందే విధంగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయనతో పాటు కల్వకుర్తి జెడ్పీటీసీ భరత్ కుమార్, పదర వైస్ ఎంపీపీ వరుణ్‌కుమార్, నాయకులు ఉన్నారు.

ఉప్పునుంతల: మండలంలోని దేవదారికుంట తండాలో రెండు రోజుల క్రితం పూరిగుడిసె కాలిపోయిన బాధితురాలు వడ్డె మంగమ్మకు బుధవారం సర్పంచ్ పర్వతాలునాయక్ రూ. 2 వేలు నగదు సహాయంతోపాటు ఒక క్వింటా బియ్యం అందజేశారు. అదేవిధంగా ఆపద్బాంధవులు ఫౌండేషన్ తరపున రూ.2,500లు ఆర్థిక సాయం అందజేశారు.

ఎమ్మెల్యే పరామర్శ

మన్ననూర్: అమ్రాబాద్ మండలంలోని జంగంరెడ్డిపల్లికి చెందిన ఓ విలేకరి మంతటి శ్రీనివాసులు మాతృమూర్తి బుధవారం మృతి చెందారు. ఈ మేరకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు శంకర్, రాజు ఉన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

అచ్చంపేట రూరల్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కోరారు. బుధవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జీబీఆర్ ఛారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ గువ్వల అమల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి వివిధ మండలాల నుంచి మహిళలు భారీగా వచ్చారు. మహిళా రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, సిబ్బంది. మహిళా సంఘాల నాయకురాళ్లను ఘనంగా సన్మానించారు. మహిళా అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, చైర్‌పర్సన్ శైలాజారెడ్డి పాల్గొన్నారు.

లింగాల: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఎస్‌బీఐ మేనేజర్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో బ్యాంక్ సిబ్బంది, మండల మహిళా సమాఖ్య వారు గ్రామ సంఘాల లీడర్స్, గ్రామ ఐక్య సంఘాల వీఓఏలను ఘనంగా సన్మానించారు. రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చెంచు మహిళలతో ర్యాలీ నిర్వహించారు.

ఉప్పునుంతల: మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రైతు వేదికలో గ్రామైక్య సంఘం అధ్యక్షురాళ్లను, బుక్ కీపర్లను ఘనంగా సన్మానించారు.

అమ్రాబాద్: మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఎంపీడీఓ రాంమోహన్ అన్నారు. బుధ



భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి ఇందిర

వారం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు.

వెల్దండ: మండల కేంద్రంలోని మండల మహిళ సంఘం కార్యాలయంలో కేక్‌కట్ చేసి మహిళలు పంచుకున్నారు. ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం వాసవీక్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవాన్ని నిర్వహించారు.

కల్వకుర్తి: పట్టణంలోని పీఆర్‌టీయూ కార్యాలయంలో బుధవారం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యురాలు రమ్య, మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్ కిరణ్మయి హాజరయ్యారు.

కల్వకుర్తిరూరల్: మాలమహానాడు ఆధ్వర్యంలో మండల పరిషత్ అధ్యక్షురాలు మనోహరా చెన్నకేశవులుతో పాటు మహిళలను సన్మానించారు.

పెద్దకొత్తపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో మహిళా సిబ్బంది భాగ్యమ్మ, రంజాన్‌బీలను ఎంపీడీఓ కృష్ణయ్య, కార్యాలయ సిబ్బంది సన్మానించారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని యూనియన్



అచ్చంపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

బ్యాంక్‌లో బ్యాంక్ మేనేజర్ విజయ్ తదితరులు మహిళా ఉద్యోగస్తులను సన్మానించారు.

తాడూరు: ఐకేపీ కార్యాలయ ఆవరణలో ఐకేపీ మహిళా సిబ్బందిని సన్మానించారు. ఎంపీడీఓ గంగమోహన్, ఐకేపీ ఏపీఎం తిరుపతయ్య పాల్గొన్నారు.

తెలకపల్లి: సమానత్వం సాధన కోసం మహిళలు ఐక్య పోరాటాలు నిర్వహించాలని అఖిల భారత స్వాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కందికొండ గీత అన్నారు. బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా సమావేశమయ్యారు.

కొల్లాపూర్: జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో మెజిస్ట్రేట్ జ్యోత్స్న గుంటితో పాటు మహిళా న్యాయవాదులు, సిబ్బందిని న్యాయమూర్తులు వెంకటరమణ సుహాస్, ఆర్‌వీఎస్ఎస్ మిథున్‌తేజలు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. శ్రీవాణి విద్యానిలయంలో పేద మహిళలను ఇందిరాగాంధీ అభిమానసంఘం జిల్లా అధ్యక్షులు రంగినేని జగదీశ్వరుడు సత్కరించారు. మున్సిపల్



మేనా ఆధ్వర్యంలో సన్మానిస్తున్న నాయకులు

కార్మికులను మాజీ ఎంపీపీ సుధారాణి సత్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మిని మున్సిపల్ ఉద్యోగులను సన్మానించారు.

కోడేరు: మండల పరిధిలోని తీగలపల్లిలో మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్‌వాడీ సెంటర్‌లో సమావేశం నిర్వహించారు.

మన్ననూర్: అమ్రాబాద్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపీడీఓ రామ్మోహన్ టీచింగ్, నాన్ టీచింగ్ మహిళా ఉపాధ్యాయు



కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్న ఎంపీడీఓ



కొల్లాపూర్‌లోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో కేక్ కట్‌చేస్తున్న మెజిస్ట్రేట్ జ్యోత్స్న తదితరులు

లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

నాగర్‌కర్నూల్‌రూరల్: సీపీఐ మహిళా సంఘం ఆధ్వర్యంలో, మేన ఆధ్వర్యంలో మున్నూరు కాపు పంక్షన్ హాల్‌లో మహిళలను సన్మానించారు.



బొందలపల్లిలో రావేఫ్ విద్యార్థినులు



అచ్చంపేటలో మహిళా రైతును సన్మానిస్తున్న గువ్వల అమల



ఐకేపీ కార్యాలయంలో మహిళా సిబ్బందికి సన్మానం



సిర్సవాడ గ్రామపంచాయతీలో..



మహిళలను సన్మానిస్తున్న బ్యాంక్ సిబ్బంది



పెద్దకొత్తపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో మహిళా సిబ్బందిని సన్మానిస్తున్న ఎంపీడీఓ కృష్ణయ్య



ఎంపీపీని సన్మానిస్తున్న మాల మహానాడు నాయకులు



మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన సురేందర్‌రెడ్డి



వెల్దండలోని ఐకేపీ కార్యాలయంలో మహిళ సంఘం ఆధ్వర్యంలో కేక్‌కట్ చేస్తున్న మహిళలు



తెలకపల్లిలో మహిళలను సన్మానించిన నాయకులు



ఉప్పునుంతల మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ..



లింగాలలో సన్మానిస్తున్న ఎస్‌బీఐ మేనేజర్

మినుము పంటకు నిప్పు.. రూ.5లక్షల నష్టం



పరిశీలిస్తున్న సర్పంచ్, తదితరులు

పెంట్లవెల్లి: మండల పరిధిలోని జటప్రోల్ గ్రామ శివారులో కృష్ణానది తీరాన నీటి మునక పొలాల్లో జటప్రోల్‌కి చెందిన కురవ మద్దిరెడ్డి కొన్నేళ్లుగా పొలాలను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. ఆయన కౌలు పంటపైనే ఆధారపడి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈఏడాది యథావిధిగా పంట వేసిన అనంతరం కోసి కుప్పవేశారు. అయితే బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు నిల్వ చేసిన పంటకు నిప్పంటించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న రైతు పొలం దగ్గరకు వెళ్లి పంటను చూడగా కాలి బూడిదైపోయింది. వెంటనే సర్పంచ్ ఎస్‌కే ఖాజా, గ్రామస్తులకు సమాచారం అందించగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. దాదాపు రూ.5 లక్షల వరకు నష్టం వాటిల్లిందని వాపోయారు. కొంతమందిపై అనుమానం ఉందని, చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌ను వేడుకున్నారు.

బ్యాంకు సేవలపై కళాజాతా

తాడూరు: ఏపీజీవీబీ ఆధ్వర్యలలో బుధవారం కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కర్నూల్ జాత వారిచే బ్యాంకు సంబంధిత వివిధ సంక్షేమ పథకాలు, డిపాజిట్లు, సామాజిక భద్రత, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవన జ్యోతి బీమా యోజన, అటల్ పింఛన్‌యోజన, సైబర్ మోసాలు, బంగారు రుణాలపై అవగాహన కల్పించారు. అనంతరం బ్యాంకు మేనేజర్ హరికుమార్ మాట్లాడుతూ ఏపీజీవీబీ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, బ్యాంకు సేవలపై సంబంధిత అధికారులు వెల్లడించే వివిధ అంశాలపై అవగాహన కలిగి ఉం



మాట్లాడుతున్న బ్యాంకు మేనేజర్ హరికుమార్

డాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు రవికుమార్, చైతన్య, మహాలక్ష్మి భాస్కర్, సురేశ్‌కుమార్, వెంకటేశ్, విజయ్, తేజ పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ

కొల్లాపూర్ రూరల్: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ మీటింగ్ హాల్‌లో మండల స్థాయి 12వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వారం రోజుల నుంచి గ్రామాలలో పర్యటించి పనుల అవకతవకలపై విచారణ చేసిన డీఆర్‌పీలు, మండల స్థాయి సామాజిక తనిఖీ కార్యక్రమానికి హాజరయ్యారు. గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు 2021–22 సంవత్సరానికి సంబంధించిన పనులను రికార్డులను ఎంజీఎన్ ఆర్‌ఈజీఎస్ అడిషనల్ డీఆర్‌డీఓ రాజేశ్వరి సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల రికార్డులు, డీఆర్‌పీలు సమర్పించిన నివేదికలను ఆమె క్షుణంగా పరిశీలించారు. రికార్డులు, నివేదికలు సక్రమంగా లేనిగ్రామాల ఈజీఎస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తదుపరి సోషల్ ఆడిట్‌లో అక్రమాలు జరిగినట్లు తెలితే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. వేసవిలో కూలీలకు వందరోజులు పనులు కల్పించాలన్నారు. 12వ విడత సామాజిక తనిఖీలో గ్రామాలలో సక్రమంగా పనులు జరగలేదని ఆమె అధికారులపై అసహనం



మాట్లాడుతున్న ఎన్ఆర్ఈజీఎస్ అడిషనల్ డీఆర్‌డీఓ రాజేశ్వరి

వ్యక్తం చేశారు. ముందుగా ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు ఎన్ఆర్ఈజీఎస్ నియామకాలపై అవగాహన కల్గి ఉండాలని సూచించారు. గ్రామాలలో సామాజిక తనిఖీల సభలు పెట్టకపోవడంతో ఆమె ఫీల్డ్ అసిస్టెంట్లను మందలించారు. ఎన్నికల కోడ్‌ను సాకుగా చూపి సభలు పెట్టకపోవడం విడ్డూరమన్నారు. ఆమెతో పాటు వచ్చిన జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు కూడా రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ మనోహర్, ఏపీఓ మల్లికార్జున్ పాల్గొన్నారు.

నర్సరీల్లో మొక్కలు పెంచాలి

పెద్దకొత్తపల్లి: గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీలలో మొక్కలు పెంచాలని ఎంపీడీఓ కృష్ణయ్య అన్నారు. సాతాపూర్‌లో బుధవారం నర్సరీ, చెట్ల కట్టింగ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 25 గ్రామపంచాయతీల్లో నర్సరీలలో మొక్కలను విరివిగా పెంచి సంరక్షించాలని సూచించారు. ఔషధ మొక్కలు, పండ్ల మొక్కలు, పూలమొక్కలను పెంచాలని ఆయన అన్నారు. ఈ పరిశీలనలో టెక్నికల్ అసిస్టెంట్లు మణిరాం, వెంకటేశ్, ఈసీ రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వేషధారణ

అచ్చంపేట రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా డిపో సూపరింటెండెంట్ పీటీ కుమార్ ఏకపాత్రాభినయంలో మాయల ఫకీర్ వేషధారణలో నటన ఆకట్టుకుంది. మహిళామణులు రాణిస్తున్న తీరును వివరించారు. మగవారికి సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. డీఎం రాజశేఖర్, సిబ్బంది బాబునాయక్, కృష్ణయ్య, చంద్రయ్య, ఇందిరమ్మలు ఆయనను సన్మానించారు.

కొనసాగుతున్న 'హాథ్ సే హాథ్ జోడో యాత్ర'

పెంట్లవెల్లి: మండల పరిధిలోని గోపులాపురం, సింగవరంలలో హాథ్ సే హాథ్ జోడోయాత్ర కొనసాగుతోంది. ఇందులో భాగంగా కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు గడపగడప తిరిగి కాంగ్రెస్ చేసిన పథకాలు, భవిష్యత్‌లో చేయనున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు, రైతులకు రుణమాఫీ, ఇంట్లో అర్హత కలిగిన వారికి మిషన్, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేల రైతుబంధు అందిస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో కొల్లాపూర్‌లో



మాట్లాడుతున్న చింతలపల్లి జగదీశ్వర్‌రావు

కాంగ్రె జెండా ఎగురవేయాలని అన్నారు. కార్యక్రమంలో కొల్లాపూర్ బ్లాక్ కాంగ్రెస్ రాముయాదవ్, శివానందం, రామకృష్ణగౌడ్, రాంచందర్, కురుమయ్య, గోపాల్, మహేష్ పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాల పరిశీలన

వెల్దండ: గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ప్రోత్సహించడానికి ప్రభుత్వం మంజూరు చేసిన క్రీడా ప్రాంగణాలను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఎంపీడీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని చెదురుపల్లి, పోషమ్మగడ్డతండా తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు, డంపింగ్‌యార్డులు, శ్మశాన వాటికలు, నర్సరీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన క్రీడా మైదానాలకు స్థలాలను ఎంపిక చేసి పనులను పూర్తి చేయాలన్నారు. వేసవి కాలం



పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసులు

లో విద్యార్థులు, యువకుల కోసం క్రీడా ప్రాంగణాలను సిద్ధం చేయాలన్నారు. అసంపూర్తిగా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శులు సురేందర్‌రెడ్డి, ఫైయాజ్, శ్రీనివాసులు ఉన్నారు.

న్యాయం చేయాలి

కల్వకుర్తిరూరల్: తమ కుమారుడి మృతికి కారణమైన వాటర్ ప్లాంట్ యజమానులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని పట్టణానికి చెందిన బుడగ జంగాల దంపతులు మణెమ్మ, జమ్ములు కోరారు. బుధవారం వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 2వ తేదిన నాగర్‌కర్నూల్ రోడ్డులో జరిగిన ప్రమాదంలో తమ కుమారుడు మరణించారని చెప్పారు. మైనర్ అయిన తమ కుమారుడిని వాటర్ ప్లాంట్ యజమానులు తమకు తెలియకుండా పనిలో పెట్టుకోవడంతో రిజిస్ట్రేషన్ లేని బైక్‌పై తమ కుమారుడిని వాటర్ బిల్లు వసూలు కోసం పంపిన సందర్భంలో రోడ్డు ప్రమాదం జరిగి మృతిచెందాడన్నారు. మృతి చెందిన సంఘటనలో రూ.13 వేలు ఇచ్చారని, ఎందుకు డబ్బులు ఇస్తున్నారో తెలియదన్నారు. తమ కుమారుడు అక్కడ పని చేస్తున్నాడని అప్పుడే తెలిసిందన్నారు. తమ కుమారుడి మృతికి కారణమైన వాటర్‌ప్లాంట్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయంచేయాలని బాధితులు కోరారు.

కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఆర్థిక సాయం

వెల్దండ: మండల కేంద్రంలో బ్రహ్మగిరి దేవాలయ ఆవరణలో నిర్మిస్తున్న విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ భవన నిర్మాణానికి బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంజీవ్‌కుమార్ రూ.50వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భూపతిరెడ్డి, విజయ్‌గౌడ్, సంఘం మండల అధ్యక్షుడు అన్నదానం కృష్ణయ్య, పాండుచారి, రామాచారి, చెన్నయ్యచారి, జంగాచారి, ప్రసాద్‌చారి, శ్రీనివాస్‌చారి తదితరులు ఉన్నారు.